నేటి నుంచి వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు

మైలార్‌దేవ్‌పల్లి, మే 25: చరిత్రాత్మకమైన వెంకన్నగుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయ 7వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్‌కాలనీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఆలయాన్ని విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. ఈనెల 29న స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాట్లు నిర్వహించామన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

వెంగళరావునగర్, మే 25: తాళంవేసిన ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలు పోలీసులు తెలిపారు. ఎస్సార్‌నగర్‌లోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో అర్చకుడిగా పని చేస్తున్న నగేశ్ శుక్రవారం బంధువుల ఇంట్లో శుభకార్యానికి ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి వెళ్లాడు. రాత్రి 10 గంటల సమయంలో ఇద్దరు దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువాలో దాచిన 2 తులాల బంగారు ఆభరణాలు, 750 గ్రాముల వెండి వస్తువులు దొంగిలించుకుపోయారు. ఉదయాన్నే చోరీ జరిగిన విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఎస్సార్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చోరీ జరిగిన ఇంటికి సమీపంలోని సీసీ టీవీ పుటేజీలను పరిశీలిస్తున్నారు.

ఆరుగురు సెల్‌ఫోన్ స్నాచర్ల అరెస్ట్

వెంగళరావునగర్, మే 25: నడుచుకుంటూ వెళ్లే పాదచారుల చేతుల్లోని సెల్ ఫోన్లను లాక్కొని ఉడాయిస్తున్న ముఠాను ఎస్ఆర్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. సెల్‌ఫోన్లతో పాటు ద్విచక్ర వాహనాలను కూడా చోరీ చేస్తున్నట్లు గుర్తించారు. ఓ బాలుడు సహా ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.4 లక్షల విలువ చేసే 12 సెల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఆర్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ జానకి రాములు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్‌లోని ఫిరోజ్‌గూడకు చెందిన కె.సాయిహనుమాన్(19) బాలానగర్ రాజుకాలనీకి చెందిన ఎండీ అఫ్రోజ్(19), ఎండీ నసీరుద్దీన్ పటేల్(18), బాలానగర్ గౌతంనగర్‌కు చెందిన బిట్టు కుమార్‌షా(20) ముఠాగా ఏర్పడి నగరంలోని వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల పై తిరుగుతుంటారు. ఒంటరిగా ఫోన్ మాట్లాడేవారిని టార్గెట్ చేసి క్షణాల్లో చేతుల్లోని సెల్‌ఫోన్లను లాక్కొని ఉడాయిస్తారు. చోరీలు చేయడం కోసం బైక్‌లు కూడా దొంగలిస్తుంటారు. చోరీ చేసిన సెల్ ఫోన్లను ఓ బాలుడు, గౌతంనగర్‌కు చెందిన ఎండీ ఇమ్రాన్(22)లకు ఇచ్చి వారితో తక్కువ ధరకు విక్రయిస్తుంటారు. ఎస్ఆర్ నగర్, బాలానగర్, కూకట్‌పల్లి, సనత్‌నగర్, మాదాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో వీరు సెల్ ఫోన్ల చోరీలకు పాల్పడ్డారు. తాజాగా ఎస్ఆర్ నగర్, సనత్‌నగర్ ఠాణాల పరిధిలో మూడు చోట్ల సెల్ ఫోన్లను చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సీసీ పుటేజీల ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి 9 కేసులకు సంబంధించి 12 సెల్‌ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

స్విమ్మింగ్‌లో మెళకువలు నేర్పాలి

- వట్టినాగులపల్లిలో స్విమ్మింగ్ పోటీలు ప్రారంభం
- అంతర్జాతీయ స్థాయిలో స్విమ్మింగ్‌కు మంచి ఆదరణ

హాజరైన జాతీయ స్విమ్మింగ్ అసోసియేషన్ చైర్మన్ పట్లోళ్ల చంద్రశేఖర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న నిర్వాహకులు

మణికొండ, మే 25: అంతర్జాతీయ స్థాయిలో స్విమ్మింగ్‌కు మంచి ఆదరణ ఉందని, చిననాటి నుంచే మెళకువలు నేర్పితే ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు అంతర్జాతీయస్థాయిలో సత్తా చాటవచ్చని ఆలిండియా స్విమ్మింగ్ అసోసియేషన్ చైర్మన్ పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. వట్టినాగులపల్లిలోని డీడీ



పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న నిర్వాహకులు

స్పోర్ట్స్ సిమ్మింగ్‌పూల్‌లో శనివారం ఆర్చి క్రీడా సంస్థ ఆధ్వర్యంలో అండర్-18 స్విమ్మింగ్ పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చంద్రశేఖర్‌రెడ్డి హాజరై వివిధ విభాగాల్లో జరిగిన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని క్రీడలతో పోల్చితే స్విమ్మింగ్‌కు అంతర్జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. ప్రతి రోజు స్విమ్మింగ్ చేసేవారు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ సాధించిన చిన్నారులకు చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఆనంద్, శిక్షకులు విజయ, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులు ప్రజల్ని చైతన్యం చేయాలి

హిమాయత్‌నగర్‌లో జెండాను ఆవిష్కరణ చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

హిమాయత్‌నగర్, మే 25: ప్రగతిశీల కళాకారులు తమ సృజనాత్మకమైన కళారూపాలతో ప్రజలను చైతన్యపరిచి, ఇప్టా వారసత్వాన్ని ముందుకు సాగించాలని ఇప్టా జాతీయ ఉపాధ్యక్షుడు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి పల్లె నరసింహ పిలుపునిచ్చారు. ఇప్టా 81వ ఆవిర్భావ దినోత్సవం శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య, లౌకికవాద పరిరక్షణ కోసం విభిన్న భాషలకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు అభ్యుదయ భావాలతో ఇప్టా సంస్థను స్థాపించారని గుర్తుచేశారు. అన్యాయాలకు వ్యతిరేకంగా స్వరం పెంచడం లక్ష్యంగా పెట్టుకుని అణగారినవర్గాల వాణిని వినిపించేందుకు ఇప్టా పనిచేస్తుందన్నారు. దేశంలో సాహిత్యం, చరిత్ర, సినిమా, సంగీతం, సంస్కృతి, రాజకీయాల్లో ఇప్టా కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీస్తూనే వారిని మరింత చైతన్యం పరిచేందుకు కళాకారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, నాయకులు కె.లక్ష్మి నారాయణ, కె.ఉప్పలయ్య, సైదులు, విజయ్, డప్పు వెంకన్న, వెంకటేశ్, స్వామి, బి.స్టాలిన్, విలాస్‌రావు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి మల్లయ్య సేవలు మరువలేనివి

కవాడిగూడ, మే 25: బీసీల హక్కుల కోసం, గంగపుత్రుల సంక్షేమానికి ఏఎల్ మల్లయ్య చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి, ఉపాధ్యక్షుడు గూడబోయిన శివరత్నం, ఏర్వ బాలయ్య, కోశాధికారి ఎర్రబోయిన మల్లేశ్ అన్నారు. శనివారం తెలంగాణ గంగపుత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏఎల్ మల్లయ్య 86వ జయంతి సందర్భంగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఆయన విగ్రహం వద్ద పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆర్‌కే భగవాన్, అంబటి మల్లయ్య, సుధాకర్ గంగపుత్ర, కంటె రాంచందర్, వెలకటస్వామి, సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు రాచమల్ల స్వర్ణలత, ప్రధాన కార్యదర్శులు చెరక సంగీత, ఎం. సునీత, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఏఎల్ మల్లయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం నాయకులు

బహిరంగంగా చెత్త వేస్తే చర్యలు

- ఓపెన్ ప్రదేశాల్లో చెత్త వేస్తే అక్కడే జరిమానా: డీసీ సేవా ఇస్లావత్
- పెద్దమ్మబస్తీలో జీవీపీల తొలగింపుపై అవగాహన కార్యక్రమం

బోరబండ సైట్-3 పెద్దమ్మబస్తీలో జీవీపీల తొలగింపుపై బస్తీ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న డీసీ సేవా ఇస్లావత్

జూబ్లీహిల్స్, మే 25: బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే చర్యలు తీసుకుంటామని గార్బేజ్ వనరబుల్ పాయింట్ (జీవీపీ) వద్ద చెత్త వేస్తున్న వారిని పట్టుకుని అక్కడే జరిమానా విధిస్తామని యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ హెచ్చరించారు. శనివారం బోరబండ సైట్-3 పెద్దమ్మబస్తీలో జీవీపీల తొలగింపుపై బస్తీ కమిటీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. రోడ్లపై జీవీపీలను పూర్తిగా తొలగించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. 19వ సర్కిల్‌లోని యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్, రహ్మత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో ప్రతిఇంటికీ స్వచ్ఛ ఆటో వస్తుందని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఆటో సిబ్బందికి చెత్త ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛ ఆటోకు చెత్త ఇవ్వకుండా రోడ్లపై వ్యర్థాలు వేస్తే రూ. వెయ్యి నుంచి రూ.10 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ శానిటేషన్, యూసీడీ బృందాలు జీవీపీల వద్ద నిఘా పెంచాలని చెప్పారు. చెత్త వేస్తున్నప్పుడే వారిని పట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూసీడీ డీపీఓ వెంకటకిషన్‌రావు, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, శానిటరీ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, కమ్యునిటీ ఆర్గనైజర్లు, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ ప్రతినిధులు, బస్తీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

త్రోబాల్‌కు పూర్వ వైభవం తేవాలి

అండర్-15 సబ్ జూనియర్ నేషనల్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే జట్లకు కిట్లు పంపిణీ

క్రీడాకారులకు జెర్సీలు, కిట్లు పంపిణీ చేసిన అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్‌యాదవ్

జూబ్లీహిల్స్, మే 25: త్రోబాల్ క్రీడకు పూర్వవైభవం తేవాలని తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.నవీన్‌యాదవ్ అన్నారు. ఈనెల 28 నుంచి 30 వరకు పంజాబ్‌లోని పటియాలలో జరుగనున్న అండర్-15 సబ్ జూనియర్ నేషనల్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే జట్లను ప్రకటించారు. ఉపాధ్యక్షుడు పి.జగన్మోహన్ గౌడ్, కిరణ్‌చారిలతో కలిసి జెర్సీని ఆవిష్కరించి క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు.

అండర్-15 సబ్ జూనియర్ బాలుర జట్టు..

కెప్టెన్‌గా సిద్ధార్థ్, క్రీడాకారులు జశ్వంత్, వరుణ్, జయంత్, అక్షయ్, జాన్ మేగన్, శ్రీరాం, మనీశ్‌యాదవ్, అభినవ్, నాని, ఆదర్శ్, రణయ్, రయీస్, అఫ్రోజ్.

అండర్-15 సబ్ జూనియర్ బాలికల జట్టు..

కెప్టెన్ రక్షిత, క్రీడాకారిణులు శ్వేత, హారిక, తేజస్విని, అతిథి, దర్శన, యశ్వంతి, జశ్విత, శ్రీవింద, ఎ.సైని, మనస్విక్ర, లేఖన, రిత్విక, కేజియా గ్రేస్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారు.

కోచ్‌లు వాసుదేవ్ (బాలుర), శరత్‌కుమార్‌రెడ్డి (బాలికల)తో పాటు రెండు జట్లకు మేనేజర్‌గా ఎస్ఎన్.శశాంక్, టెక్నికల్ ఆఫీసర్‌గా పీబీ చక్రపాణి వ్యవహరించనున్నారు.

వైద్యుల బదిలీల్లో పారదర్శకత పాటించాలి

సుల్తాన్‌బజార్, మే 25 : జూన్‌లో చేపట్టనున్న వైద్యుల సాధారణ బదిలీలను ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా చేపట్టాలని రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మెడికల్ కళాశాలల వైద్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం కోఠిలోని డీఎంఈ డాక్టర్ వాణికి 33 జిల్లాల మెడికల్ కళాశాలల వైద్యుల బృందం వినతి పత్రం అందజేసింది. అనంతరం డాక్టర్లు వి.శేఖర్, చంద్రశేఖర్, జగతి, సాంబశివారెడ్డి, ఎం. కవిత మాట్లాడుతూ.. వైద్యుల సాధారణ బదిలీల్లో అసోసియేషన్ నాయకుల పాత్ర లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వైద్యులకు స్థాన చలనం కల్పించడంతో పాటు రెండేళ్లకు మించి గ్రామీణ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు బదిలీల్లో అవకాశం కల్పించాలని కోరారు. సాధారణ బదిలీల్లో బదిలీ కావల్సిన కొందరు వైద్యులు అ సోసియేషన్‌ల ముసుగులో గత పదేళ్లుగా ఒకే చోట పని చేస్తున్నారని, దీంతో వారి ఆగడాలు మితిమీరిపోయాయని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యుల బదిలీలను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయమై డీఎంఈ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. డాక్టరర్లు సూర్యనారాయణ, అజమ్, అమరావతి, కవిత, హేమలత, అరుణ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

డీఎంఈ ఎదుట మీడియాతో మాట్లాడుతున్న వివిధ మెడికల్ కళాశాలల వైద్యులు

హిమాయత్‌నగర్‌లోని పాఠశాల ఆవరణలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

విద్యతో పాటు క్రీడల్లో సత్తా చాటాలి

హిమాయత్‌నగర్, మే 25: విద్యార్థులు విద్యతో పాటు క్రీడ రంగాల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్‌స్కూల్ వైస్ చైర్మన్ మణికొండ ప్రార్థన సూచించారు. హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్‌లో నెల రోజుల పాటు జరిగిన క్రియేటివ్ చైల్డ్ సెంటర్ సమ్మర్ క్యాంప్ శనివారం ముగిసాయి. గ్రేడ్ నర్సరీ నుంచి 6వ తరగతి విద్యార్థులు ఆర్ట్స్, క్రాఫ్ట్స్, యోగా, జిమ్నాస్టిక్స్, డ్యాన్స్, సంగీతం, జుంబా ఫిట్‌నెస్, అవుట్‌డోర్, ఇండోర్ గ్రేమ్స్‌లో తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ప్రార్థన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తిని, నైపుణ్యాలను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామంజుల, ప్రిన్సిపాల్స్ ఫమిద, రేఖారావు, ఫాతిమా ఖాజిమ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, మే 25: గగన్‌పహాడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మీనాక్షి, సాతంరాయి, జైభవానీ ఫీడర్ల పరిధిలో ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు సాతంరాయి గ్రామం, మీనాక్షి పేపర్ మిల్, మీనాక్షి బ్యాక్‌సైడ్ ఇండస్ట్రీయల్, సాతంరాయి ఇండస్ట్రీయల్, జైభవానీ ఇండియా లైన్, అన్నపూర్ణమిల్, లియో ల్యామినేట్స్, గగన్‌పహాడ్, గోల్డ్ డ్రాప్, మీనా కెమినల్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు గ్రీన్‌సిటీ, జల్‌పల్లి పారిశ్రామికవాడ, గగన్‌పహాడ్ పారిశ్రామికవాడ, డ్రీమ్ ఎవెన్యూ, డ్రీమ్ మోనార్చ్, లోహియాలేన్, చర్చిలేన్, వెంకటేశ్వరకాలనీ, గోల్డ్ డ్రాప్ లేన్, మీనా కెమినల్ ఇండస్ట్రీ ఏరియా, సెలబ్రేసన్ ఫంక్షన్ హాల్, మెట్రోమాల్, ఫిలికాన్ రబ్బర్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 5 వరకు గగన్‌పహాడ్ గ్రామం, మెట్రోమాల్ బ్యాక్ సైడ్, ఆంధ్రా లిక్కర్, గోషాల, కరాచీ బేకరీ, గగన్‌పహాడ్, గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడల్లో, ఫిలికాన్ రబ్బర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

క్రీడాకారులకు ప్రాధాన్యం ఇవ్వాలి

హిమాయత్‌నగర్‌లో ఎమ్మెల్యే సాంబశివరావుకు సత్కారం చేస్తున్న బాబురావు

హిమాయత్‌నగర్, మే 25: రాష్ట్రంలోని క్రీడాకారులను మరింత ప్రోత్సాహం అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు కోరారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రీడా అభివృద్ధి కోసం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సాంబశివరావును కోరినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజ మౌళి, నాయకులు రాజుయాదవ్, పానుగంటి పర్వతాలు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్ల పంపిణీ

పెద్దతూప్ర అనాథాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

శంషాబాద్ రూరల్, మే 25: చిన్నగొల్కొండ సహకార సంఘం వైస్ చైర్మన్ గుర్రం రణధీర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని పెద్దతూప్ర గ్రామంలోని మెరియా సాధన్ అనాథాశ్రమంలో శనివారం పండ్లు, భోజనం అందించిన్నట్లు తెలిపారు. నజీరోధీన్, గుండి ప్రవీణ్‌కుమార్, జీబీ సుభోద్, పాల్సన్, సంజీ వరెడ్డి, నజీమోద్దీన్, ప్రశాంత్, గణేశ్‌నాయక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అన్నదానం

మైలార్‌దేవ్‌పలి, మే 25: భక్తిశ్రద్ధలతో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్‌కాలనీలోని వెంకన్నగుట్ట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం అన్నదానం నిర్వహించారు. భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. టీఎన్‌జీవోస్‌కాలనీతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రతి శనివారం ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.